


కదిరి శాసన సభ్యులు డా॥ పి.వి. సిద్ధారెడ్డి గారికి
జన్మదిన శుభాకాంక్షలు
Many More
Happy Returns
of the Day
- Advt. Feature


K.V. రమేష్‌రెడ్డి
Ex-మున్సిపల్ ఛైర్మన్, కదిరి
జన్మదిన
శుభాకాంక్షలు
ప్రియతమ ఎమ్మెల్యే
డా॥ పి.వి. సిద్ధారెడ్డి గారు
గడప, గడపకు కార్యక్రమం దిగ్విజయంగా
ముగించుకొని నేడు జన్మదిన వేడుకలు
జరుపుకుంటున్న సందర్భంగా
మా శుభాకాంక్షలు.
ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని
మనసారా కోరుకుంటూ...
Happy Birthday
లింగాల కృపాకర్‌రెడ్డి
కౌన్సిలర్, కదిరి మున్సిపాలిటీ
కె.వి. సాయి ప్రణీత్ రెడ్డి
కుటాగుళ్ళ, కదిరి
డాక్టర్ పి.వి. సిద్ధారెడ్డి గారు
MLA, కదిరి నియోజకవర్గం
వైస్ ఛైర్మన్
సి.ఎ. ఇస్మాయిల్
22వ వార్డు కౌన్సిలర్
29వ వార్డు కౌన్సిలర్
బండారు మురళీ
YSRCP నాయకులు
యం.ఎస్. ఫయాజ్ అలీఖాన్
26వ వార్డు కౌన్సిలర్
కొలిమి జిలాన్
YSRCP నాయకులు
కిన్నెర కళ్యాణ్
7వ వార్డు కౌన్సిలర్
YSRCP నాయకులు
12వ వార్డు కౌన్సిలర్
YSRCP నాయకులు
జావీద్
7వ వార్డు కౌన్సిలర్
6వ వార్డు కౌన్సిలర్
రంగారెడ్డి
35వ వార్డు కౌన్సిలర్
23వ వార్డు కౌన్సిలర్
ఆర్. చిన్న గంగన్న
YSRCP నాయకులు
ఇలాహి
YSRCP నాయకులు
కోలార్ మహమ్మద్ హుస్సేన్
2వ వార్డు కౌన్సిలర్
36వ వార్డు కౌన్సిలర్


జన్మదిన
శుభాకాంక్షలు
నిగర్వి, నిరాడంబరుడు, జనహృదయనేత, కదిరి ప్రాంత బిడ్డ, బలహీన వర్గాల ఆశాజ్యోతి,
కదిరి ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న డా॥ P.V. సిద్ధారెడ్డి గారికి
జన్మదిన శుభాకాంక్షలు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని
మనసారా కోరుకుంటూ...
నారాయణస్వామి
వైస్ ఎం.పి.పి
నల్లచెరువు (మం॥)
రామలక్ష్మమ్మ
వైస్ ఎం.పి.పి
నల్లచెరువు మం॥
నరసింహా రెడ్డి
ఎం.పి.టి.సి,
ఉబిచెర్ల,
నల్లచెరువు మం॥
పి. భాస్కర్ రెడ్డి
ఎం.పి.టి.సి,
పూలకుంట,
నల్లచెరువు మం॥
రమణారెడ్డి గారు
ఎం.పి.పి.
నల్లచెరువు (మం॥)
డా॥ పి.వి. సిద్ధారెడ్డి గారు
MLA, కదిరి
మాధవిలత
ఎం.పి.టి.సి,
పి. కొత్తపల్లి,
నల్లచెరువు మం॥
సుమియా
ఎం.పి.టి.సి,
నల్లచెరువు మం॥
లక్ష్మీదేవి
ఎం.పి.టి.సి,
నల్లచెరువు మం॥
సుజాత
ఎం.పి.టి.సి,
తలమర్లవాండ్లపల్లి,
నల్లచెరువు మం॥
జహారాబీ
కో-ఆప్షన్ సభ్యులు
నల్లచెరువు







అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు



తనకల్లు: ఇందుకూరివాండ్లపల్లిలో పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి

తనకల్లు: కుల, మత, వర్గ, రాజకీయ, పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఇందుకూరివాండ్లపల్లి, బడవాండ్లపల్లి, కురబతాతన్నగారిపల్లి గ్రామాల్లో గురువారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే ఆయా గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. తమకు వలంటీర్ల ద్వారా ప్రతి పథకం ఇంటి వద్దకే అందుతున్నట్లు లబ్ధిదారులు తెలిపారు. ప్రభుత్వం నుంచి పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరించిన ఎమ్మెల్యే.. బుక్‌లెట్లను అందజేశారు. స్థానిక సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా.. సమస్యలను సత్వరం పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ చైర్మన్ ఈశ్వర్‌రెడ్డి, ఎంపీడీఓ పూల నరసింహులు, సర్పంచ్ రామాంజులమ్మ, ఎంపీటీసీ మాధవరెడ్డి, జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ, నాయకులు శ్రీనివాసుల నాయుడు, బడా నాగభూషణ రెడ్డి, సమర సింహారెడ్డి, పూల మురళి, నాగరాజారెడ్డి, జయచంద్రారెడ్డి, యర్రపరెడ్డి పాల్గొన్నారు.

'ముగిసిన గడప గడపకూ మన ప్రభుత్వం'

ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం కదిరి నియోజకవర్గంలో ముగిసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి మాట్లాడుతూ నియోజనవర్గంలో 206 రోజుల పాటు 93 గ్రామ సచివాలయాల పరిధిలోని 1,00,516 కుటుంబాలను సందర్శించినట్లు తెలిపారు. ఆయా కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే కాకుండా సంక్షేమ పథకాల అమలు తీరుతెన్నుల గురించి తెలుసుకున్నట్లు పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. గడప గడపకూ మన ప్రభుత్వం పూర్తి అయినందున ప్రతి గ్రామ సచివాలయానికి రూ.20 లక్షల ప్రత్యేక గ్రాంటును ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. ప్రత్యేక నిధులతో ప్రణాళిబద్ధంగా అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వివరించారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం కోసం గ్రామాలకు వెళ్లినప్పుడు జగనన్నపై ప్రజలు చూపిన ఆదరణ, అభిమానాన్ని ఎప్పటికీ మరచిపోలేనని సంతోషాన్ని వ్యక్తం చేశారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నియోజకవర్గంలో దిగ్విజయంగా పూర్తి కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

నేడు ఆత్మీయ సమావేశం

శుక్రవారం కదిరిలోని బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఆత్మీయ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే సిద్దారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక సంస్థల ప్రతినిధులు, పార్టీ నాయకులు, అనుబంధ విభాగాల సభ్యులు, కార్యకర్తలు, వలంటీర్లు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు.







నవరత్నాలతో సంక్షేమ వెలుగులు

- 'గడప గడపకూ మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నవరత్నాలు పేరుతో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక 40వ వార్డులో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వార్డులో ఇంటింటికీ తిరుగుతూ పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. వార్డులో విద్యుత్ స్తంభాలు శిథిలావస్థకు చేరుకుని ప్రమాదకరంగా ఉన్నాయని పలువురు వార్డు ప్రజలు ఎమ్మెల్యేకు తెలిపారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి శిథిలావస్థకు చేరుకున్న విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. మరికొంత మంది సీసీ రోడ్లు, డ్రైన్‌లు ఏర్పాటు చేయాలని కోరారు. తొలుత వార్డులో డ్రైన్‌లు నిర్మించడం జరుగుతోందని అవి పూర్తవ్వగానే సీసీ రోడ్లు ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కేతిరెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వంద శాతం నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. పట్టణంలో ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి 13 వేల మందికి పైగా ఇళ్ల పట్టాలను పంపిణీ చేశామని గుర్తు చేశారు. పేదల సొంతింటి కలను సాకారం చేయడం జరిగిందన్నారు. అనంతరం సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించి పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేయాలని సూచించారు. ఎక్కడైనా పథకాల అమలులో చిన్నపాటి ఆరోపణ వచ్చిందంటే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి, కౌన్సిలర్ మట్టిద్దుల సుజాత, వార్డు ఇన్‌చార్జ్ మట్టిద్దుల కేశవరెడ్డి, నాయకులు అంజన్‌రెడ్డి, హనుమంతు, వేమ నారాయణ రెడ్డి, కాంట్రాక్టర్ ఆది నారాయణ రెడ్డి, వడ్డే ఆది, మహబూబ్ పీరా, చంద్రశేఖర్ పాల్గొన్నారు.


40వ వార్డులో సమస్యలు తెలుసుకుంటన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి










గడపగడపకు
మన ప్రభుత్వం
206 - రోజులు
93 - సచివాలయాలు
89 - గ్రామపంచాయితీలు
36 - వార్డులు
735 - పల్లెలు
1,00,516 - గృహములు
ప్రతి చెరువుకు నీళ్లు
ప్రతి ఊరుకి రోడ్డు
గడప గడపకు సంక్షేమం
చెప్పాడంటే - చేస్తాడంటే
Thank you CM sir
గౌ॥ శ్రీ వై.యస్. జగన్‌మోహన్‌రెడ్డి గారు
ముఖ్యమంత్రివర్యులు, ఆంధ్రప్రదేశ్
డాక్టర్ పి.వి. సిద్దారెడ్డి గారు
MLA, కదిరి నియోజకవర్గం
గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తిచేయుటకు
సహకరించిన గౌరవ ప్రజా ప్రతినిధులకు, YSR కాంగ్రెస్ పార్టీ
కుటుంబ సభ్యులకు, గౌరవ వాలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి,
మండల, మునిసిపల్ అధికారులకు
అందరికీ వందనం-అభివందనం
YSR కాంగ్రెస్ పార్టీ - కదిరి నియోజకవర్గం

క్లుప్తంగా

వ్యవసాయ రంగ సంస్కరణలపై నేడు సదస్సు



రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేనికి స్వాగతం పలుకుతున్న అధికారులు

ప్రశాంతి నిలయం: రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు గురువారం రాత్రి పుట్టపర్తి ప్రశాంతి నిలయం చేరుకున్నారు. శాంతిభవన్ అతిథి గృహం వద్ద జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారి వేలాయుధం, ఏడీఈ వై.ఫక్రుద్దీన్, టీఎస్ షబ్బీర్ అహమ్మద్ తదితరులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. శుక్రవారం ఉదయం 10:30 గంటలకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని స్పందన సమావేశపు హాల్‌లో వ్యవసాయ రంగం–సంస్కరణలపై జరిగే సదస్సులో కొమ్మినేని శ్రీనివాస రావు పాల్గొంటారు.

వైస్ చైర్‌పర్సన్‌గా షంషాద్ బేగం బాధ్యతల స్వీకరణ

ధర్మవరం అర్బన్: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గురువారం మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్–2గా షంషాద్ బేగం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమెకు మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, వైస్ చైర్మన్–1 వేముల జయరామిరెడ్డి, కౌన్సిలర్లు, మున్సిపల్ ఉద్యోగులు, యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు వైకే శ్రీనివాసులు, కార్యదర్శి సుంకు సుకుమార్, సభ్యులు డాక్టర్ సుబ్బారావు, పోలా ప్రభాకర్, శీలానాగేంద్ర, బండి నాగేంద్ర, వైఎస్సార్‌సీపీ నాయకుడు చాంద్‌బాషా తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వైస్ చైర్‌పర్సన్–2 షంషాద్ బేగం మాట్లాడుతూ.. పట్టణ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు.

పుడా వీసీగా బాధ్యతలు స్వీకరించిన శేషన్న

ప్రశాంతి నిలయం: పుట్టపర్తి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వైస్ చైర్మన్‌గా బండి శేషన్న గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రజలకు సేవలను చేరువ చేస్తూ ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని శేషన్న తెలిపారు.

ఏ మొహం పెట్టుకుని వచ్చావ్ బాబూ


- కదిరి ప్రాంత వాసుల ధ్వజం
- కుప్పంకు నీళ్లు తీసుకెళ్లేందుకు కదిరికి కన్నీళ్లు
- ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదు
- వైఫల్యాలకు నిదర్శనంగా నిలిచిన శిలాఫలకాలు



బంజారాల కమ్యూనిటీ భవనం కోసం చంద్రబాబు వేసిన శిలాఫలకం (ఫైల్)



కదిరిలో ప్రెస్‌క్లబ్ నిర్మాణం కోసం శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న బాబు (ఫైల్)



కుప్పంకు నీళ్లు తరలించుకు పోయిన చెర్లోపల్లి రిజర్వాయర్

కదిరి: 'నీ ప్రాంతానికి న్యాయం చేయాలంటూ మాకు కన్నీళ్లు మిగిల్చావ్! ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని మళ్లీ వస్తున్నావు?' అంటూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై కదిరి ప్రాంత వాసులు ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కదిరి ప్రాంతానికి చంద్రబాబు చేసిన ద్రోహంపై మండి పడుతున్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి ఇచ్చిన ఒక్క హామీనీ నెరవేర్చలేకపోయారన్న అసహనం సర్వత్రా వ్యక్తమవుతోంది. మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పుణ్యమా అని కదిరి ప్రాంతానికి వచ్చిన కృష్ణా జలాలను ఇక్కడి రైతుల పొలాలకు అందకుండా కుప్పంకు తరలించుకు పోయిన చంద్రబాబు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టీడీపీ హయాంలో కదిరి ప్రాంతానికి చంద్రబాబు చేసిన మోసాలు, ద్రోహాలు మచ్చుకు కొన్ని..

- 2014లో ముఖ్యమంత్రి హోదాలో కదిరికి వచ్చిన చంద్రబాబు వేమారెడ్డి కూడలిలో ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ..'కదిరి నియోజకవర్గ ప్రజలు ఇక్కడ టీడీపీ అభ్యర్థిని ఓడించారు. అయినా సరే కదిరి పట్టణ ప్రజలు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కదిరికి రింగ్‌రోడ్ మంజూరు చేస్తున్నాను' అని చెప్పారు. ఐదేళ్లు పూర్తవుతున్నా రింగ్ రోడ్డు గురించి పట్టించుకోలేదు. ఇదే అంశాన్ని ప్రశ్నిస్తూ అప్పటి వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త డాక్టర్ పీవీ సిద్దారెడ్డి చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను అధికారాన్ని అడ్డుపెట్టుకుని స్థానిక టీడీపీ నాయకులు భగ్నం చేయించారు. రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత రూ.250 కోట్లతో కదిరికి రింగ్ రోడ్డు పనులు చేపట్టారు. త్వరలో ఈ పనులు పూర్తి కానున్నాయి.
- తలుపుల మండలం ఓదులపల్లి వద్ద చేపట్టిన హంద్రీనీవా మెయిన్ కెనాల్ సొరంగ మార్గం పనులు పూర్తి చేయించడంలో అప్పటి సీఎం చంద్రబాబు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. దీంతో పనులను కాంట్రాక్టర్ అర్ధాంతరంగా ఆపేశాడు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ పనులు తిరిగి మొదలెట్టి దిగ్విజయంగా పూర్తి చేశారు.
- రాయలసీమను కరువు రక్కసి నుంచి కాపాడి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలన్న ముఖ్య ఉద్దేశ్యంతో నాడు మహానేత వైఎస్సార్ హంద్రీ నీవా ప్రాజెక్టును తెచ్చారు. ఇందులో భాగంగా కదిరి మండలంలోని చెర్లోపల్లి వద్ద రిజర్వాయర్‌ను ఏర్పాటు చేయించారు. వైఎస్ హయాంలోనే ఈ రిజర్వాయర్ పనులు 80 శాతం పూర్తయ్యాయి. మిగిలిన 20 శాతం పనులను పూర్తి చేయించకుండానే 2019 ఎన్నికలకు ముందు సీఎం హోదాలోనే చెర్లోపల్లి రిజర్వాయర్ గేట్లను చంద్రబాబు ఎత్తి కదిరి ప్రాంత రైతులకు అన్యాయం చేస్తూ కృష్ణా జలాలను కుప్పంకు తరలించుకుపోయారు. చంద్రబాబు వైఖరిని నిరసిస్తూ అప్పటి వైఎస్సార్‌సీపీ కదిరి నియోజకవర్గ సమన్వయకర్త డా.సిద్దారెడ్డి రోజంతా హంద్రీ–నీవా కాలువలోనే 'కుప్పంకు నీళ్లు–కదిరి ప్రాంతానికి కన్నీళ్లా?' అంటూ జలదీక్ష కూడా చేశారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి చొరవతో కదిరి ప్రాంతంలోని అన్ని చెరువులూ కృష్ణా జలాలతో నిండాయి.
- కదిరి ప్రాంత గిరిజనుల కోసం 'బంజారా కమ్యూనిటీ భవనం' నిర్మిస్తున్నామంటూ 2014 జూలై 24న సీఎం హోదాలో ఓ శిలాఫలకాన్ని చంద్రబాబు ఆవిష్కరించారు. తర్వాత భవన నిర్మాణం చేపట్టలేదు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే బంజారాల కమ్యూనిటీ భవన నిర్మాణానికి అధికారికంగా అర ఎకరం స్థలం కేటాయించింది.
- కదిరి ప్రాంత పాత్రికేయుల కోసం రూ.5లక్షలతో ప్రెస్‌క్లబ్ భవనాన్ని నిర్మిస్తామని చంద్రబాబు గతంలో హామీ ఇచ్చి 2014 జూలై 25వ తేదీన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. చివరకు ఈ హామీ కూడా నెరవేర్చలేదు. ఇప్పటికీ ఆ శిలాఫలకం చంద్రబాబును వెక్కిరిస్తూనే ఉంది.

అన్ని వర్గాలనూ దగా చేశారు



బంజారాలకు కమ్యూనిటీ భవనం కట్టిస్తానని సీఎం హోదాలో చంద్రబాబు హామీ ఇచ్చారు. శిలాఫలకం కూడా వేశారు. అయితే కనీసం స్థలం కూడా చూపలేకపోయారు. కేవలం గిరిజనులనే కాదు.. అన్ని వర్గాల ప్రజలనూ దగా చేసిన నీచ చరిత్ర చంద్రబాబుది. కదిరికి ఇచ్చిన ఒక్క హామీని నెరవేర్చని ఆయన మళ్లీ కదిరిలో పెట్టేందుకు సిగ్గుండాలి. అందుకే జనం నిన్ను నమ్మం బాబు అంటున్నారు.

– కృష్ణానాయక్, బంజారా సంఘం నాయకుడు, కదిరి

ముమ్మాటికీ రైతుద్రోహి బాబునే



మిగిలిన 20 శాతం పనులు పూర్తి చేయకుండానే చెర్లోపల్లి రిజర్వాయర్ నుంచి కుప్పంకు చంద్రబాబు నీళ్లు తీసుకెళ్లి ఈ ప్రాంత రైతులకు కన్నీళ్లు మిగిల్చారు. కంటి ముందే నీరు పారుతున్నా పంటలకు అందివ్వలేక నానా ఇబ్బందులు పడ్డాం. రైతులకు ఇచ్చిన రుణ మాఫీ హామీ కూడా సక్రమంగా నెరవేర్చలేదు. ముమ్మాటికీ ఆయన రైతు ద్రోహినే.

– ప్రసాద్, చెర్లోపల్లి, కదిరి మండలం

చెప్పేదొకటి చేసేదొకటి !

- ప్రాజెక్టుల సందర్శన పేరుతో జిల్లాలో చంద్రబాబు పర్యటన
- గొల్లపల్లి రిజర్వాయర్ చూడకుండానే ముందుకు..
- ఆద్యంతం ఎన్నికల ప్రచారాన్ని తలపించిన వైనం



పెనుకొండ ప్రాంతంలో పర్యటిస్తున్న చంద్రబాబు

కదిరి/పెనుకొండ రూరల్: ప్రాజెక్టుల సందర్శన పేరుతో రాయలసీమ జిల్లాల్లో పర్యటిస్తున్న టీడీపీ అధినేత చంద్రబాబు గురువారం జిల్లాలోనూ పర్యటించారు. ముందుగా కియా పరిశ్రమ దగ్గరకు వెళ్లిన బాబు.. అక్కడ సెల్ఫీ దిగారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన సభలో ఎన్నికల స్పీచ్ తరహాలో మాట్లాడారు. గొల్లపల్లి రిజర్వాయర్‌ను సందర్శించాల్సి ఉన్నా సారీ తమ్ముళ్లు మళ్లీ వస్తా అంటూ అటుగా వెళ్లకుండా కొడికొండ చెక్ పోస్టు గోరంట్ల మీదుగా కదిరికి వెళ్లిపోయారు. అనంతరం కదిరిలో రోడ్‌షో నిర్వహించి ప్రసంగించారు. రాత్రికి అక్కడే బస చేశారు.

నేతల బల ప్రదర్శన

చంద్రబాబు పర్యటన .. మాజీ ఎమ్మెల్యే బీకే పార్థసారథికి, సవితమ్మకు బలప్రదర్శన వేదికగా మారింది. బీకే వర్గీయులు ఒక వైపు, సవితమ్మ వర్గీయులు ఒక వైపు మోహరించారు. రెండు ప్రత్యేక గజమాలలను ఏర్పాటు చేయించి నువ్వా..నేనా అంటూ పోటా పోటీకి సిద్ధమయ్యారు. ఒక వర్గం బీకే జిందాబాద్ అంటూ , మరో వర్గం సవితమ్మ జిందాబాద్ అంటూ కేరింతలు కొట్టారు. రెండు గజమాలలను చూసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు వింతగా చూస్తుండిపోయారు. అయితే సమావేశంలో చంద్రబాబు కొంతసేపు మాజీ ఎమ్మెల్యే బీకే పార్థసారథిని పక్కన ఉంచుకోగా తర్వాత సవితమ్మను పక్కన పిలుచుకుని ప్రసంగించారు. ఆ తర్వాత ఇరువర్గాలతో చంద్రబాబు విడివిడిగా చర్చించినట్లు పార్టీ శ్రేణుల ద్వారా తెలిసింది.

టోకెన్ కొట్టు.. పెట్రోల్ పట్టు

చంద్రబాబు పర్యటనలో భాగంగా మాజీ కురుబ కార్పొరేషన్ చైర్మన్ సవితమ్మ టీడీపీ కార్యకర్తలకు పెద్ద ఎత్తున పెట్రోల్ టోకెన్లను పంచిపెట్టారు. తన పెట్రోల్ బంకులో టోకెన్లు ఇచ్చిన ద్విచక్ర వాహనదారులకు రూ.200 పెట్రోల్ వేశారు. బైక్‌లకు స్టిక్కర్లను అతికించి బుక్‌లో ఎంట్రీ చేశారు.

పంటల సాగు చేపట్టండి

పుట్టపర్తి: వ్యవసాయానికి ప్రభుత్వం పెద్ద పీట వేసిందని, ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్ట పోయిన ప్రతి రైతుకూ ఉచిత పంటల బీమా పరిహారాన్ని అందజేస్తోందని రైతులకు జిల్లా ఉద్యాన అధికారి చంద్రశేఖర్, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి సూచించారు. బుక్కపట్నం మండలం చంద్రాయునిపల్లి సమీపంలోని మామిడి తోటలో గురువారం నిర్వహించిన తోట బడి కార్యక్రమంలో వారు మాట్లాడారు. మామిడి సాగులో చేపట్టాల్సిన సస్య రక్షణ చర్యలను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ రమణయ్య, హెచ్‌ఓ నవీన్, సచివాలయ అసిస్టెంట్ ఆశాజ్యోతి, అన్నపూర్ణ పాల్గొన్నారు.

అనారోగ్యంతో రైతు ఆత్మహత్య

తనకల్లు: మండల పరిధిలోని తొట్లివారిపల్లిలో సాంబశివారెడ్డి (71) అనే రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలు.. సాంబశివారెడ్డి అనారోగ్యంతో గత కొంతకాలంగా బాధపడుతున్నాడు. మనస్థాపానికి గురైన అతడు ఇంట్లో ఉన్న పురుగుల మందుతాగి అపస్మారకస్థితిలో పడిపోయాడు. చికిత్స కోసం కదిరి ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ మృతి చెందాడు.

'నాడు–నేడు' పనులు వేగవంతం చేయండి



అధికారులతో సమీక్షిస్తున్న జేసీ చేతన్

పుట్టపర్తి అర్బన్: రెండో దశ మనబడి నాడు – నేడు పనులను నాణ్యతగా పారదర్శకంగా చేపట్టాలని జాయింట్ కలెక్టర్ చేతన్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో నాడు–నేడు పనుల పురోగతిపై ఏఈలు, ఫీల్డ్ ఇంజనీర్లు, ఎంఈఓలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ రెండవ దశ నాడు–నేడు పనులను 5 విధాలుగా చేపట్టడం జరుగుతోందన్నారు. నిధులకు ఎలాంటి సమస్య లేదని, నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో ఫేస్2లో 1081 పాఠశాలలను ఎంపిక చేయగా 631లో వివిధ దశల్లో పనులు జరుగుతున్నాయని చెప్పారు. వచ్చే వారంలోపు 18 అంగన్‌వాడీ భవన నిర్మాణాలు, 91 పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణం, 40 పాఠశాలల్లో వంట గదులు, 71 పాఠశాలల్లో మరమ్మత్తులు పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలోని 21 జూనియర్ కళాశాలల్లో సుమారు రూ.4 కోట్లతో జరుగుతున్న పనులు ఆగష్టు చివరి నాటికి పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ డీఈఓ మీనాక్షి, ఐసీడీఎస్ పీడీ లక్ష్మీకుమారి, పీఆర్ ఎస్ఈ గోపాల్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ రషీద్‌ఖాన్ పాల్గొన్నారు.

కరువు, చంద్రబాబు అవిభక్త కవలలు

- కదిరిలో పర్యటించే నైతిక హక్కు బాబుకు లేదు
- ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి



కదిరి: 'కదిరి ప్రాంత రైతులను నట్టేట ముంచి కుప్పంకు దౌర్జన్యంగా హంద్రీ–నీవా జలాలను తరలించుకెళ్లిన చంద్రబాబుకు ఈ ప్రాంతంలో పర్యటించే నైతిక హక్కు లేదు. చంద్రబాబు పాలన మొత్తం కరువుతో సాగింది. అన్నీ కరువు మండలాలే. కరువు, చంద్రబాబు అవిభక్త కవలలు' అని అని కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. గురువారం తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హంద్రీ–నీవా ప్రాజెక్టుకు ఎన్టీఆర్ శిలాఫలకం వేస్తే ఆయనకు వెన్నుపోటు పొడిచి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు అప్పటి తన 9 ఏళ్ల పాలనలో కేవలం రూ.9 కోట్లు ఖర్చు చేసి, ప్రాజెక్ట్ లక్ష్యాన్ని నీరుగార్చారన్నారు. మహానేత వైఎస్సార్ హయాంలో రూ.6 వేల కోట్లు ఖర్చు చేసి దాదాపు 90 శాతం పనులు పూర్తి చేశారని గుర్తు చేశారు. ఈ క్రమంలో చెర్లోపల్లి రిజర్వాయర్‌కు అందిన కృష్ణా జలాలతో కదిరి నియోజకవర్గంలోని అన్ని చెరువులనూ నింపేందుకు ప్రయత్నిస్తున్న రైతులను లాఠీలతో కొట్టించి, దౌర్జన్యంగా కుప్పంకు తరలించుకుపోయిన నీచ చరిత్ర చంద్రబాబుదన్నారు. తలుపుల మండలంలో హంద్రీ–నీవా టన్నెల్ పనులను పూర్తి చేయలేక చేతులెత్తేస్తే ఆ పనులను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పూర్తి చేయించిందన్నారు. రెయిన్‌గన్లతో వేరుశనగ పంటను కాపాడానని గొప్పలు చెప్పి రూ.వందల కోట్లు దోపిడీ చేశారని విమర్శించారు. కదిరికి బైపాస్‌రోడ్డు, పాత్రికేయులకు ప్రెస్‌క్లబ్, బంజారాలకు కమ్యూనిటీ భవనం అని చెప్పి మోసగించిన చంద్రబాబుకు కదిరిలో పర్యటించే నైతిక హక్కు లేదన్నారు.

నేడు భారీ సభ..

సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కదిరి నియోజకవర్గ వ్యాప్తంగా 93 సచివాలయాల పరిధిలో 206 రోజుల పాటు నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతం కావడంపై ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు సహకరించిన అధికారులు, స్థానిక సంస్థ ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేసేందుకు శుక్రవారం ఉదయం కదిరిలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి పిలుపునిచ్చారు.



ఎన్నికలప్పుడే ప్రాజెక్టులు గుర్తుకొస్తాయా?

- సాగునీటి ప్రాజెక్టులపై మాట్లాడే అర్హత చంద్రబాబుకు లేదు
- హంద్రీ–నీవా పనులు 80 శాతం పూర్తి చేసిన ఘనత డాక్టర్ వైఎస్సార్‌దే
- ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ధ్వజం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

నల్లమాడ: సాగు, తాగునీటి ప్రాజెక్టులపై ఉత్తుత్తి మాటలతో ప్రజలను మభ్య పెట్టేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి మండిపడ్డారు. నల్లమాడకు చెందిన రిటైర్డ్ వీఆర్‌ఓ రామకృష్ణారెడ్డి వర్ధంతిని గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి తొలుత రామకృష్ణారెడ్డి చిత్రపటం ముందు పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. వ్యవసాయం దండగ అంటూ సాగునీటి ప్రాజెక్టులను నిర్వీర్యం చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. రైతులను మోసం చేసిన చంద్రబాబు యుద్ధభేరి పేరుతో సాగునీటి ప్రాజెక్టుల సందర్శనకు రావడం విడ్డూరంగా ఉందన్నారు. డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తన హయాంలో జలయజ్ఞం పేరుతో రూ.వేల కోట్లు ఖర్చుచేసి హంద్రీ–నీవా కాలువ పనులను 80 శాతం పూర్తి చేశారన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు తక్కిన 20 శాతం పనులను కూడా పూర్తి చేయలేదని ధ్వజమెత్తారు. అనంతపురం జిల్లాలోని బైరవాని తిప్ప (బీటీపీ)ను పూర్తి చేస్తామని 2014 ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన చంద్రబాబు మాట తప్పారని గుర్తు చేశారు. అదే బైరవాని తిప్ప ప్రాజెక్టు నిర్మాణానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తొలి విడతలో రూ.240 కోట్లు విడుదల చేశారని తెలిపారు. కుప్పంను మున్సిపాలిటీ చేసింది కూడా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని తెలిపారు. ఎన్నికలప్పుడే చంద్రబాబుకు ప్రాజెక్టులు, ప్రజల సమస్యలు గుర్తుకు వస్తాయని ఎద్దేవా చేశారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని 193 చెరువులను కృష్ణా జలాలలతో నింపుతామని సీఎం జగన్ హామీ ఇచ్చారని తెలిపారు. హామీకి కట్టుబడి చెరువులకు నీరందించేందుకు నిధులు కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే సోదరుడు దుద్దుకుంట శ్రీనివాస రెడ్డి, యువనేత టీడీ క్రిష్ణసుమన్ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి టీడీ కేశవరెడ్డి, నల్లమాడ మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాసరెడ్డి, సహకార సంఘం అధ్యక్షుడు ఏ.గంగిరెడ్డి, రమణారెడ్డి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి పోరాడాలి

పుట్టపర్తి టౌన్: రజకులు ఐక్యతగా ఉంటూ సమస్యల పరిష్కారానికి పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర రజక అభివృద్ధి సంఘం ప్రధాన కార్యదర్శి కమ్మన్న పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలో సాయిఆరామంలో జిల్లా అధ్యక్షుడు గుడిసె సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జిల్లా రజక అభివృద్ధి సంఘం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. జిల్లా కేంద్రంలో త్వరలో జరగబోయే రజకుల మహాసభను విజయవంతం చేయాలని కోరారు. సంఘం గౌరవాధ్యక్షుడు శంకర్, ఉపాధ్యక్షుడు వెంకటనారాయణ, నాయకులు డాక్టర్ రమణ, శ్రీరాములు పాల్గొన్నారు.

పట్టణ పరిశుభ్రతకు ప్రత్యేక చర్యలు

ధర్మవరం అర్బన్: చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ వేయకుండా చర్యలు చేపట్టామని మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, కమిషనర్ శేషన్న తెలిపారు. గురువారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ట్రాక్టర్ల డ్రైవర్లు, యజమానులతో సమావేశాన్ని నిర్వహించారు. ట్రాక్టర్లపై అతికించే స్టిక్కర్లను విడుదల చేశారు. మేనేజర్ ఆనంద్, ఇంజనీరింగ్ విభాగం ఈఈ సత్యనారాయణ పాల్గొన్నారు.

ఇంటికో మొక్క.. ఆరోగ్యానికి రక్ష

- ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి



జగనన్న కాలనీలో మొక్కలు నాటిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి

ధర్మవరం: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని, ఇంటికో మొక్క నాటి పెంచి పోషిస్తే ఆరోగ్యానికి రక్షగా ఉంటుందని ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి అన్నారు. పట్టణంలో కొత్తగా ఏర్పాటవుతున్న జగనన్న కాలనీల్లో ప్రతి ఇంటా ఓ మొక్క విధిగా నాటి సంరక్షించేలా చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే.... గురువారం కుటుంబసభ్యులతో కలసి పోతులనాగేపల్లి రోడ్డులోని జగనన్న లేఔట్‌లో పర్యటించారు. ఎమ్మెల్యే సతీమణి సుప్రియ, సోదరుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి, 40 వార్డుల కౌన్సిలర్లు, సచివాలయ సిబ్బంది, మున్సిపల్ అధికారులతో కలసి ప్రతి ఇంటి ఎదుట మొక్కలు నాటి, నీరు పోశారు. ఏకంగా ఒకే రోజు 4 వేల మొక్కలు నాటి రికార్డు సృష్టించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి మాట్లాడుతూ... కాలుష్య కోరల్లో చిక్కుకుని మానవాళి మనుగడ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. కాలుష్యాన్ని నివారించాలంటే పచ్చని మొక్కలు నాటి సంరక్షించడం ఒక్కటే మార్గమన్నారు. ఇందుకు తనవంతుగా జగనన్న కాలనీల్లో 13 వేలకు పైగా మొక్కలను నాటి, లబ్ధిదారుల భాగస్వామ్యంతో సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రెండో దశ కింద పట్టణంలోని 40వేల ఇళ్ల వద్దరూ ఇదే తరహాలో మొక్కలు నాటేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, వైస్ చైర్మన్లు వేముల జయరామిరెడ్డి, షంషాద్‌బేగం, వార్డు సచివాలయాల కన్వీనర్లు చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్, అన్ని వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

130 గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాం

తనకల్లు: మండల పరిధిలోని ఇందుకూరివారిపల్లి, కురబ తాతన్న గారిపల్లి గ్రామాల్లో తారురోడ్ల నిర్మాణానికి గురువారం ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఎలాంటి రోడ్డు సౌకర్యం లేని 130 గ్రామాలకు రోడ్డు సదుపాయం కల్పించినట్లు తెలిపారు. మండలంలోని ఇందుకూరివాండ్లపల్లికి రూ.75 లక్షలు, కురబ తాతన్నగారిపలికి రూ.42 లక్షలతో రోడ్లు వేయిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ చైర్మన్ ఈశ్వర్‌రెడ్డి, సర్పంచ్ రామాంజులమ్మ, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు బీఎస్ తబ్రేజ్, జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ, ఎంపీటీసీ మాధవరెడ్డి, నాయకులు శ్రీనివాసుల నాయుడు, వెంకటరెడ్డి, బడా నాగభూషణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఇందుకూరివాండ్లపల్లి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి

వాల్మీకి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాలు

చెన్నేకొత్తపల్లి: వాల్మీకి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా మేడాపురం గ్రామానికి చెందిన బాలును నియమించినట్లు సంఘం జిల్లా అద్యక్షుడు మీనుగ నారాయణ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. సంఘం అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తామన్నారు.

కర్నూలుకు వెళ్లి పించన్ అందజేత

రామగిరి: మండలంలోని పెద్దకొండాపురం గ్రామానికి చెందిన వలంటీర్ శ్రీనివాసులు కర్నూలు ఆస్పత్రికి వెళ్లి పింఛన్ అందించాడు. గ్రామానికి చెందిన బోయ సుబ్బరాయుడు కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ కర్నూలు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. వలంటీర్ అక్కడికెళ్లి పింఛన్ అందించాడు.

ఆలయ నిర్మాణానికి రూ.50 వేల విరాళం

ధర్మవరం రూరల్: మండల పరిధిలోని ఓబుళనాయనపల్లిలో నూతనంగా నిర్మించనున్న లక్ష్మీ నరసింహస్వామి ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సతీమణి కేతిరెడ్డి సుప్రియ రూ.50 వేలు విరాళంగా అందజేశారు. గురువారం ఈ మొత్తాన్ని ఎమ్మెల్యే స్వగృహంలో గ్రామ పెద్దలకు అందజేశారు. అనంతరం గ్రామపెద్దలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.